చేశారు. అతను నిరుద్యోగని, పైపెచ్చు రెండు సంవత్సరాలుగా అలా వున్నాడని విని కొండంత బాధపడ్డారు ఇరవైసార్లు పెదవి చప్పరించారు నిరుద్యోగసమస్యను రూపుమాపలేక పోయినందుకు ప్రభుత్వాన్ని, తీవ్రంగా, ఘాటుగా విమర్శించారు. విలాంటిచర్యలు తీసుకుంటే యువలోకం హర్షించి సుఖిస్తుందో వివరించారు.

చివరకు—

'అబ్బాయ్! నీ రాజకీయవేత్తలా నేనూ లెక్చరిచ్చాను — అదంతా మర్చిపో!... నిష్ప్రయోజనం ... నీకేదైనా సాయం చేద్దామనుంది—మూడు-మద్రాసులో గంగారాం అండ్ కంపెనీ అని ఒకటుంది—మంచి లాభాలు గడిస్తున్న సంస్థలలో అదొకటి—అక్కడి చీఫ్ అకౌంటెంట్ అప్పారావు నా ప్రమిత్రుడు—శిష్యుడు అన్నీ—నీకో వుత్తరం రాసిస్తాను—కోమారు వెళ్ళిరా—ఏదైనా తోవ చూపిస్తాడు. నామాట కాదనడు—అతనికి నేనంటే అమితమైన అభిమానం' అంటూ తన లెటర్ హెడ్‌మీద చకచకా వుత్తరంరాసి కవర్లో బంధించి అతని కందించారు. ప్రకాశం కృతజ్ఞత వెలిబుచ్చి వచ్చేస్తుంటే 'ఈ యాభైరూపాయలు నీ దగ్గరుంచు' అన్నారు.

'ఇది నీమంచితనానికి పారితోషికం కాదు నాయనా! మద్రాసు వెళ్ళేందుకు దారి ఖర్చులకని అప్పుగా యిస్తున్నా—'

ప్రకాశం మహానందంగా ఆడబ్బు తీసుకుని మరోసారి కృతజ్ఞత తెలియజేసి బయటపడ్డాడు—

ఆ తరువాత ఆయన్ని కలుసుకోటం వీలు పడలేదు — మళ్ళీ అప్పడగటానికి వెదుకుతున్నాడు—

అసలు తనకీ వుద్యోగం వస్తుందని అతను కల్లో కూడా అనుకోలేదు.

గంగారాంఅండ్ కంపెనీ చేరకుని అప్పారావుగారి పరిచయపత్రం అందించాడు

ఆయన సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టి కుశలప్రశ్నలు వేశారు ముఖ్యంగా దత్తగారి ఆరోగ్యం ఎలావుందని, ఆయన కాలక్షేపం ఎలా సాగుతోందని అడిగి తెలుసుకున్నారు కాఫీ ఇప్పించారు

'మా ఆఫీసులో కాషియర్ పోస్టు ఖాళీగావుందోయ్ — నలుగుర్ని ఇంటర్వ్యూ


# సుగుణా ఎంటర్‌ప్రైజెస్ (రిజిష్టర్డు)

**కాళికా లేన్** మేజిస్ట్రేటు కోర్టు ఎదుట **కాకినాడ. (ఏ.పి.)**

[ సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కట్టుదిట్టమైనపద్ధతులలో పెద్దఎత్తుననిర్వహించబడుతున్నసంస్థ ]

**సాహిత్య పోటీ నెం. 1.**

**మా ప్రత్యేకత :—తక్కువ ఎంట్రీ ఫీజు, ఎక్కువ బహుమతులు**

## రు. 25,000 గెలుపొందండి

| | | |
|---|---|---|
| ఆల్ కరెక్టు: రు. 20,000 | ఎంట్రీ రుసుము | ముగింపు తేదీ 12-2-71 |
| 1 తప్పు: రు. 3,000 | 1 ఎంట్రీ రు. 1 | రిసొల్యూషన్ 19—2—71 |
| తప్పులు రు. 1,500 | 4 ఎంట్రీలు రు. 3 | |
| ఎక్కువ ఎంట్రీలు పంపిన | 10 ఎంట్రీలు రు. 7 | ఆంధ్రపత్రిక డైలీ, |
| 4 గురికి వరుసగా రు 200, | 100 ఎంట్రీలు రు. 60 | ఆంధ్రజ్యోతి డైలీలలో |
| రు 150. రు 100, రు 50 | | ప్రచురించబడును. |

ఆధారములు :—

1. ఆడది తన గతి తను చూచుకోలేనంతవరకూ మగవాడు ఏదారికి మలుపుతే ఆ దారిలోనే పయనించక / ప్రవహించక తప్పదు.
2. స్త్రీ దేశానికి నాయకత్వం వహించటం, పెద్ద పెద్ద పదవులు నిర్వహించటం ఆ సంగతి అలా ఉంచండి, ముందు జీవించే అర్హత/సమర్థత ఒకటి సంపాదించుకోవాలంటాను.
3. కళాపిపాసి హృదయమతి కోమలంగా / సుకుమారంగా ఉంటుంది. బాధను చూసి బాధపడిపోతుంది. ఉదార భావాలతో ఉప్పొంగి పోతూ ఉంటుంది
4. మానవు డెప్పుడూ సంఘంనుండి వేరు కాలేడు. సంఘంలో భాగస్వామిగా ఉంటూనే సంఘోన్నతికోసం / మంచి మార్పుకోసం ప్రయత్నిస్తుండాలి.
5. గాయపడిన హృదయాలు, చెదిరిన మనసులు, అతి వికృతమైన / శోచనీయమయిన మానస స్థితికి దిగజారిపోయే ప్రమాదం ఉంటుంది
6. దైవత్వం ఏదో పాలులో లేకుండా మానవమాత్రుడు యే మహత్కార్యం/ ఘనకార్యం చెయ్యలేడు.
7 ఏ మనిషినైనా అర్థం చేసుకోవాలంటే ఆ మనిషిని పరిశీలించాలి/అనుసరించాలి.
8 మనకు గిట్టనివాడు ఉపకారం/మంచిపనులు చేస్తున్నా మన హృదయంలో అతనిపట్ల ఉన్న వ్యతిరేకత ఒక్కసారిగా తొలగిపోదు.
9. ఆ మాటల్లో శిథిల సౌధం ముందు నిలబడిన శిల్పిబాధ/వ్యథ ధ్వనించింది.
10. నిశ్శబ్దంలో నుంచి వెలువడే ఆ ఆరాధనే/ఆవేదనే గుండెల చప్పుడుగా మారుతున్నది.
11. మనస్సు అపహరించి మమతలు అందివ్వని మానినులు/ మగువలు మానవజీవితాన్నే మార్చేస్తారు.
12. మనిషి నడత వెనకాల దాగొన్న మనస్సులోని భావాలు, పరిశోధించటం, అర్థం చేసుకోవటం, వాటికి అనుగుణ్యంగా/ తగినట్లుగా నడచుకోవటం ఒక పెద్ద కళ.

**నిబంధనలు**

1 మొత్తము వాక్యము వ్రాయనవసరంలేదు. మీరు కోరుకొనే పదములు వరుసగా తెల్ల కాగితంపై వ్రాసి ఎన్ని ఎంట్రీలనయినను పంపవచ్చును. 2. ఎంట్రీ రుసుము M. O. ద్వారా పంపినచో రసీదు జతపర్చవలెను. క్రాస్ చేయని ఇండియన్ పోష్టల్ ఆర్డర్లు కూడా పంపవచ్చును. 3 రచయిత లేక రచయిత్రి వాడిన పదమే సరియయినది. 4. ఒకరికన్న ఎక్కువ గెలిచినచో బహుమతి సొమ్ము సమముగా పంచబడును. 5. మేనేజుమెంటువారిదే తుది నిర్ణయము. వివాదేమైలు కాకినాడ కోర్టులో పరిష్కరించుకొనవలెను. 6. ఆక్షేపణలు, ఫలితములు ప్రకటింపబడిన 10 రోజులలోగా 10 రూ. పంపుతూ మాకు తెలియ పర్చవలెను. 7. విజేతల లిస్టు, తరువాత పోటీ ఎంట్రీల నిమిత్తం 30 పైసలు పోష్టలు స్టాంపులు జతపర్చవలెను. 8. ముగింపు తేదీన కూడా ఎక్స్‌ప్రెస్ డెలివరీలో ఎంట్రీలు పంపవచ్చును. 9. మీ ఎంట్రీలు, మనియార్డర్లపై అడ్రసుకే పంపవలెను. 10. ఒకరు ఎన్ని ప్రయిజులయినను గెలవవచ్చును.

